# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ · జనం · జన శ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 337, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -10 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఉగ్రవాదంపై విదేశాంగ మంత్రి కీలక వ్యాఖ్యలు..



న్యూఢిల్లీ : విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మరోసారి పాకిస్థాన్‌ను దుర్మార్గపు ఆలోచనలను బయటపెట్టారు. న్యూస్ 18 రైజింగ్ ఇండియా సమ్మిట్‌లో బుధవారం ఆయన మాట్లాడారు. భారతదేశంలో ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్స హిస్తోందని పాకి స్థాన్‌ను తీవ్రంగా విమర్శించారు. ఏదైనా దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే ఆ దేశం దానంతట మిగతా..2లో

## ట్రంప్ ఎఫెక్ట్..

## సానుకూల దిశగా చైనా-భారత్ సంబంధాలు



న్యూఢిల్లీ, బీజింగ్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలతో ప్రపంచం అతలాకుతలం అవుతోంది. మరీ ముఖ్యంగా సుంకాల విధింపు తర్వాత స్టాక్ మార్కెట్లు దారుణంగా నష్టపోతున్నాయి. ఈ క్రమంలో.. భారత్-చైనా సంబంధాలు బలపడే దిశగా అడుగులు పడుతుండడం గమనార్హం. తాజాగా ఇరు దేశాల సంబంధాలపై మిగతా..2లో

## మా కార్లపై సుంకాలు తొలగించండి

## : భారత్‌ను కోరిన ఐరోపా సమాఖ్య




న్యూఢిల్లీ : : తమ కూటమి దేశాల్లో ఉత్పత్తి అయిన కార్లపై సుంకాలను తొలగించాలని ఐరోపా సమాఖ్య భారత్ ను కోరినట్లు సమాచారం. ఈయూతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొనేందుకు వీలుగా ఈ విన్నపానికి మోదీ సర్కారు సానుకూలంగా స్పందించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే కొన్ని కార్లపై 100శాతానికి పైగా టారిఫ్‌లు ఉన్నాయి.. మిగతా..2లో

# కులాలు, మతాల మధ్య ప్రధాని మోడీ చిచ్చుపెడుతున్నారు

### కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో రెచ్చిపోయిన రేవంత్.. ప్రధాని మోడీపై ఘాటు వ్యాఖ్యలు



- గతంలో బ్రిటీష్ వాళ్లను దేశం నుంచి తరిమి కొట్టినట్లే బీజేపీనీ తరిమి కొట్టాలి
- దేశమంతా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.
- గాంధీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని మండిపడ్డారు
- ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ బీజేపీ ని అడుగుపెట్టనివ్వమని కీలక ప్రకటన

హైదరాబాద్ : : గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఏఐసీసీ ప్లీనరీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కులాలు, మతాల మధ్య ప్రధాని మోడీ చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. దేశాన్ని విభజించాలని మోడీ చూస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశమంతా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కులగణన చేసి రాహుల్ గాంధీ కి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రైతులకు రుణమాఫీ‌ప్పారు. చేసినట్లు చెమోడీ, బీజేపీ నేతలు గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ బీజేపీ ని అడుగుపెట్టనివ్వమని కీలక ప్రకటన చేశారు. గతంలో బ్రిటీష్ వాళ్లను దేశం నుంచి తరిమి కొట్టినట్లే బీజేపీనీ తరిమి కొట్టాలని.. ఆ రోజులు దగ్గరలోనే ఉన్నాయని హాట్ కామెంట్స్ చేశారు. ఈ ఏఐసీసీ సమావేశంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పాల్గొన్నారు.



## నేను ఇక్కడుండగా అది అమలు కాదు: మమత

### పశ్చిమబెంగాల్‌లో వక్ఫ్ చట్టాన్ని అమలు చేసేది లేదని స్పష్టం

కోల్‌కతా: వక్ఫ్ సవరణ చట్టం అమలుపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన ప్రకటన చేశారు. పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్ చట్టాన్ని అమలు చేసేది లేదని స్పష్టం చేశారు. కోల్‌కతాలో జైన్ కమ్యూనిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మమతా బెనర్జీ మాట్లాడుతూ.. మిగతా..2లో





## సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ గుడ్ న్యూస్..!

2లో

- "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" ద్వారా దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి
- ఈ పథకం కింద, తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను రూ. 2,737 కోట్లతో ఆధునీకరించేందుకు ప్రణాళికలు
- ఈ విస్తృత ప్రణాళికలో భాగంగా భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ కూడా అత్యాధునిక సౌకర్యాలతో పునర్నిర్మాణం
- ఈ స్టేషన్‌ను రూ. 25.41 కోట్ల అంచనా వ్యయంతో మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతున్నారు.

హైదరాబాద్ : భారతీయ రైల్వేను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలన్న దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా మిగతా..2లో

## ఇలా కూడా ఆలోచిస్తారా? : జగన్ పై అనిత ఫైర్



- జగన్ పర్యటన డ్రామాను తలపించిందన్న అనిత
- జగన్ పర్యటనకు 11 వందల మంది పోలీసులతో భద్రత కల్పించామని వెల్లడి
- జగన్ మారకపోతే 11 సీట్లు కూడా రావని జోస్యం

## రూ.63,000 కోట్ల మెగా డీల్‌కు కేంద్రం క్లియరెన్స్



వివరాలు 2లో..

- దేశ రక్షణ మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఒప్పందం ఇది
- గవర్నమెంట్ టు గవర్నమెంట్ అగ్రిమెంట్ ఇది
- నౌకాదళాన్ని మరింత బలోపేతం చేయడానికి 26 రాఫెల్ మెరైన్ జెట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు
- ఈ ప్రక్రియ మొత్తం కూడా 2031 నాటికి పూర్తవుతుంది

## రేవంత్ పంపిన బిల్లుపై కేంద్రం చర్యలు తీసుకోవట్లేదు : రాహుల్ గాంధీ



2లో

అహ్మదాబాద్: దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. "చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం.

## అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు సొంతింటికి శంకుస్థాపన, 5 ఎకరాల్లో ఇంటి నిర్మాణం

### మళ్లీ బ్రాండ్ పునరుద్ధరణతో చంద్రబాబు తన సొంతి ఇంటి వ్యవహారంపైనా దృష్టిపెట్టారు.

- రాజధాని కోర్ క్యాపిటల్ ఏరియాలో ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం
- గత ఏడాది రాజధాని నిర్మాణం కోసం రైతుల నుంచి 5 ఎకరాల రిటర్నబుల్ ఫ్లాట్‌ను ముఖ్యమంత్రి కొనుగోకొనుగోలు చేశారు
- బుధవారం భూమి పూజతో రాజధాని ప్రాంతంలో సొంతింటి నిర్మాణానికి పూనుకున్నారు.
- నందమూరి, నారా కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
- అమరావతికి కేంద్ర నిధులు, రాజధాని ప్రాంతంలో ప్రముఖ సంస్థల ఏర్పాటు



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అమరావతిలో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకుంటున్నారు. రాజధాని అమరావతిలో సీఎం ఇంటికి బుధవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి కుటుంబసభ్యులు, సన్నిహిత బంధువుల సమక్షంలో భూమి పూజ నిర్వహించారు. వెలగపూడి సచివాలయం వెనక మిగతా..2లో

## అమరావతి-హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు కేంద్రం గ్రీన్ సిగ్నల్, డీపీఆర్ రూపకల్పనకు ఆదేశాలు

- వెంటనే డీపీఆర్ రూపొందించాలని సంబంధిత అధికారులను కేంద్ర హోంశాఖ ఆదేశించింది
- అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది
- త్వరలోనే అమరావతి రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ మొదలవుతుంది
- ఏపీ విభజన చట్టంలోని అంశాలను ఒక్కొక్కటిగా కేంద్రం పరిష్కరిస్తోంది.
- ఏపీ రాజధాని అమరావతికి రియల్ బూమ్ తీసుకొచ్చేందుకు సీఆర్‌డీఏ అధికారులు చర్యలు చేపట్టారు.





న్యూఢిల్లీ : : ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృ త అంశాలపై కేంద్ర హోంశాఖ దృష్టి సారించింది. ఇందులో భాగంగా అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. వెంటనే డీపీఆర్ రూపొందించాలని సంబంధిత మిగతా..2లో

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే సిద్ధం చేయండి.. మంత్రి లోకేశ్ ఆదేశం



అమరావతి : ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మరో గుడ్ న్యూస్ చెప్పారు. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోసులు భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు ప్రారంభ మై నాయి. తాజాగా విద్యా శాఖలో మిగతా..2లో

## తిరుమల, శ్రీకాళహస్తి భక్తుల కోసం కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం..!!



అమరావతి : కేంద్ర మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. మూడో సారి అధికారం లోకి వచ్చిన తరువాత మోదీ ప్రభుత్వం ఏపీకి సంబంధించి పలు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటోంది.


## ఒరిజినల్ దస్తావేజు పోయినది

నా క్లైంట్ గుంటూరు జిల్లా మంగళగిరి కాజా గ్రామ కాపురస్తుడైన పోతురాజు పానకాలరావు సన్నాఫ్ వెంకట నరసింహారావు కు చెందిన సర్వేనెంబర్ : 343/1 .బీ235 చ.గ. స్థలం కి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు 275/1995 కాజా గ్రామంలో జిరాక్స్ కు వెళ్ళినప్పుడు పోయినది మంగళగిరి ఐసిఐసిఐ బ్యాంకులో రుణం పొందుట గురించి దస్తావేజులు ఎవరికైనా దొరికిన మరియు అభ్యంతరం ఉన్నచో ఐదు రోజుల్లోపు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఆర్ .శ్రీనివాసరావు
అడ్వకేట్,
విజయవాడ., సెల్: 7398712345

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
గురువారం -10 -ఏప్రిల్-2025

## పోరాటయోధుడు చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి సందర్భంగా



పెదకాకాని ( జనం రిపోర్టర్ ): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్రనేత పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి సందర్భంగా పెదకాకాని గ్రామ సిపిఐ పార్టీ ఆఫీసు నందు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు జమీందారీ కుటుంబంలో జన్మించినప్పటికీ ఆనాటి భారత కమ్యూనిస్టు పార్టీ ఆశయాలను అందిపుచ్చుకొని, ఆనాటి జమీందారీ వ్యవస్థ మరియు పెత్తందారి వ్యవస్థలను ఎదిరించి తన ఆస్తులను సైతం ప్రజలకు పంచి పెట్టి, సిపిఐ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై, దున్నేవాడిదే భూమి, పండించేవాడు వాడే ఆసామి అనే నినాదంతో దేశవ్యాప్తంగా భూ పోరాటాలు కొనసాగించి తను సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో అనేకమంది పేదలకు పంట భూములు, బంజర భూములు ఇళ్లస్థలాలకు పంచి ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సిపిఐ చేసిన పోరాటాలలో భాగంగా రాజ భరణాలు రద్దు, బ్యాంకులు జాతీయం చేయటం వంటివి సాధించటం జరిగిందన్నారు. వారు మరణించేనాటికి ఒక వీలునామా రాసి ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆ వీలునామాలో నేను వస్తూ ఏమి తీసుకు రాలేదు పోయేటప్పుడు ఏమి తీసుకుని వెళ్ళటం లేదని, నా పుస్తకాలు లైబ్రరీకి ఇవ్వమని, నా బట్టలు అవసరమైన వారికి ఇవ్వమని, నేను ఎటువంటి ఆస్తులు కూడ పెట్టలేదని తుది శ్వాస వదిలిన మహానీయుడన్నారు. ఆయన ఆశయాల సాధనకు యువతి యువకులు విద్యార్థులు వారి అడుగుజాడలలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్, రామిశెట్టి శ్రీనివాసరావు, దర్శి లింగారావు, ఏలియా, మస్తాన్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి చట్టాన్ని నీరుగారుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు-



పెదకాకాని ( జనం రిపోర్టర్ ): - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతూ ఈశ్వరరావు పెదకాకాని మండలం కొప్పురావూరు వెనిగండ్ల గ్రామాలలో ఉపాధి పనులను పరిశీలించి ఏపిడి శివన్నారాయణ ను పని ప్రదేశాలో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు గురించి మాట్లాడుతున్న సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని మండిపడ్డారు ఉపాధి చట్టంలో పని చేసిన కూలీలకు 15 రోజులలో కూలీ డబ్బులు ఇవ్వాలని చట్టం చెబుతున్నప్పటికీ చట్టాన్ని అమలు చేయక రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పనిచేసిన ఉపాధి కూలీలకు డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. సంబంధిత ద్వామా పిడి మరియు ఏపీ డి గారిని వివరణ కోరగా నేనేమీ చేయలేను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయకపోవడం వలన మేము ఏమీ చేయలేని పరిస్థితి అని తెలియజేయడం జరిగింది ఉపాధి కూలీలు రెండు నెలలు పనిచేసిన కూడా డబ్బులు ఇవ్వకపోవడం వల్ల కుటుంబాలు గడవక అప్పు పుట్టక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఉపాధి హామీ కూలీలకు గత రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న నిధులను మంజూరు చేసి పని ప్రదేశ%శ%లో మౌలిక సదుపాయాలు కల్పించి పని ప్రదేశంలో గుడారాలు వేయించి శీతల పానీయములు మరియు మజ్జిగ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు . ఉపాధి కూలీలు అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి చిన్నచూపు తగ్గదని హెచ్చరించారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు రావలసిన డబ్బులను తక్షణమే వారి అకౌంట్లో జమ చేసేటట్లు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కూలీలందర్నీ సమీకరించి భవిష్యత్తు ఉద్యమ పోరాటాలకు సన్నద్ధం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ. ఉపాధి కూలీలు మేట్లు (మేస్త్రులు) ఏపీ డి శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల మారమ్మ జాతరమహెూత్సవం
# హాజరైన ఎస్.ఎల్ ఈరలక్కప్ప



గుడిబండ ( జనం రిపోర్టర్ ): మండలం గుడిబండ గ్రామంలో వెలసిన తుమ్మల మారమ్మ జాతర బ్రహ్మోత్సవాల్లో 3వ రోజు బుధవారం స్వామివార్ల జాతర మహోత్సవంలో భాగంగా మడకశిర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు తుమ్మల మారమ్మను దర్శించుకుని వారికి ప్రత్యేక పూజ మహా మంగళహారతి తీర్థ ప్రసాదంస్వీకరించారు, ఆలయఅర్చకులు వేదమంత్రాలతో శాలువా కప్పి పూలమాలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై టి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బి శివకుమార్, స్థానిక సర్పంచ్ జి.బి కరుణాకర్, మండల కన్వీనర్ డి.ఎల్. యంజారేగౌడు, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి, హాలుకురు కాంతరాజు, ఎంపిటిసి, పాతలింగప్ప, నారాయణస్వామి, కురుబ శేషాద్రి, రంగనాథ్, శ్రీరామ్ రెడ్డి నరసింహ, సుబ్బు, జి.బి భోజరాజు, నటరాజు, రంగధామప్ప, తిమ్మన్న, రంగప్ప, వైఎస్సార్సీపీ, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గం నుంచి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయానిధిద
## చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన - ధూళిపాళ్ళ.



పెదకాకాని ( జనం రిపోర్టర్ ): అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును పంపిణీ చేసిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ లబ్ధిదారుని వివరాలు... పెదకాకాని మండలం పెదకాకాని గ్రామానికి చెందిన రాగం రమేష్ (డెత్) వారి తరుపున రాగం పద్మజ కి రూ.5,50,000/-, గజ్జల మురళీకృష్ణ (డెత్) వారి తరుపున గజ్జల విజయలక్ష్మి కి 46,084/-, ఉల్లం నాగమణి కి 42,941/-పెదకాకాని మండలం కొప్పురావూరు గ్రామానికి చెందిన యర్రంశెట్టి నాగరాజు కి రూ.60,000/- పెదకాకాని మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన పెన్నుమనేని అనసూర్య కి రూ.40,268/- పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన బుల్లా మోహన్ రావు కి రూ.32,100/- సిద్దాల షారోను కి 40,900/-పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన కూసం నాగమల్లేశ్వరి కి రూ.90,000/- మరియు తురకపల్లి రాములమ్మకి 61,652/-చెక్కులను నరేంద్ర కుమార్ అందజేశారు... ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ సి యస్ ఈ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వప్న సాతురికి డాక్టరేట్



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కిట్స్‌డబ్ల్యు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సి యస్ ఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెస ర్ గా పనిచేస్తున్న స్వప్న సాతురికి హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం సి యస్ ఈ విభాగం ద్వారా పిహెచ్‌డి డిగ్రీ ప్రదానం చేయబడిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. ఈరోజు, ప్రెస్ మీట్ లో, కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి మాట్లాడుతూ, స్వప్న సాతురి డీప్ లెర్నింగ్ ఉపయోగించి ఛాతీ చిత్రాల నుండి ఊపిరితిత్తుల వ్యాధుల విభజన మరియు వర్గీకరణ అనే పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించారని అన్నారు. ఆమె హైదరాబాద్‌లోని మాటూరి వెంకట సుబ్బారావు ఇంజనీరింగ్ కళాశాల ఎంవి ఎస్సార్ లోని కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ బి.సంధ్య యొక్క సమర్థ పర్యవేక్షణలో తన పరిశోధనను విజయ వంతంగా పూర్తి చేశారున్యుమోనియా, క్షయ, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి ఊపిరితిత్తుల వ్యాధులను ముందస్తుగా మరియు ఖచ్చితంగా గుర్తించడం వైద్య రంగంలో ఒక క్లిష్టమైన సవాలుగా మిగిలిపోయింది, ఎందుకంటే వైద్య ఇమేజింగ్‌లో దృశ్య నమూనాల సంక్లిష్టత మరియు అతివ్యాప్తి చెందుతున్న లక్షణాలు దీనికి కారణం. స్వప్న సతురి పరిశోధన రెండు కీలక పనులపై దృష్టి సారించడం ద్వారా ఈ సమస్యను పరిష్కరిస్తుంది ఛాతీ ఎక్స్ రే చిత్రాల నుండి పల్మనరీ వ్యాధుల బహుళ తరగతి వర్గీకరణ మరియు సిటీ స్కాన్ చిత్రాల నుండి ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను గుర్తించడం. విభజన మరియు వర్గీకరణ రెండింటికీ అధునాతన లోతైన అభ్యాస పద్ధతులను ఉపయోగించడం ద్వారా, ఆమె పని బహుళ ఊపిరితిత్తుల పరిస్థితుల యొక్క స్వయంచాలక మరియు ఖచ్చితమైన గుర్తింపును అనుమతిస్తుంది. ప్రతిపాదిత విధానం రేడియాలజిస్టులకు ఛాతీ ఎక్స్ రేలలో వివిధ వ్యాధుల మధ్య తేడాను గుర్తించడంలో సహాయపడటమే కాకుండా సీటి స్కాన్‌లలో క్యాన్సర్ గాయాలను ముందస్తుగా గుర్తించడంలో కూడా సహాయపడుతుంది. ఈ స్వయంచాలక వివరణ రోగనిర్ధారణ ప్రక్రియను గణనీయంగా క్రమబద్ధీకరిస్తుంది, సకాలంలో వైద్య నిర్ణయం తీసుకోవడానికి మద్దతు ఇస్తుంది మరియు రోగి ఫలితాల మెరుగుదలకు దోహదం చేస్తుంది. పరిశోధన ప్రయాణంలో, స్వప్న సతురి ప్రఖ్యాత అంతర్జాతీయ జర్నల్స్‌లో ధ్వని సాంకేతిక పత్రాలను ప్రచురించారు అని సగర్వంగా తెలిపారుఈ సందర్భంగా ఫార్మర్ రాజ్య సభ ఎం.పి కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యం యల్ ఏ కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి సంయుక్తంగా కంప్యూటర్ టెక్నాలజీ పరిశోధన రంగంలో సమాజానికి అవసరమైన పరిశోధనలు చేస్తున్నందుకు స్వప్న సాతురినిశుభాకాక్షలతో అందించారు ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, ప్రొఫెసర్ మరియు సిఎస్ఇ విభాగం అధిపతి, డాక్టర్ పి. నిరంజన్, ప్రొఫెసర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్. డాక్టర్ పి. రమేష్ రెడ్డి , వివిధ విభాగాల డీన్ లు అండ్ విభాగాధిపతులు. కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి. ప్రభాకరా చారి, అధ్యాపకులు మరియు సిబ్బంది పిహెచ్‌డి నీ పొందడం పట్ల స్వప్న సాతురి ని అభినందించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

## డ్వాక్రా మహిళలకు వ్యక్తిగత రుణాలు పంపిణీ....



పెదకాకాని(జనం రిపోర్టర్) :పెదకాకాని మండల పరిషత్ కార్యాలయంలో పెదకాకాని మండలం డ్వాక్రా మహిళలకు 128 మందికి ఉమన్ లైట్ ఎంటర్ప్రైజెస్ క్రింద మహిళలకు వ్యక్తిగత రుణాలు1 కోటి 66 లక్షలు చెక్కు, మరియు స్త్రీ నిధి కింద 1840 మందికి 331 గ్రూపులకు 11కోట్లు 80 లక్షల చెక్కు మరియు సబ్ ప్లాన్ (ఉన్నతి ) క్రింద 78 మందికి మెంబెర్స్ కు 41,లక్షల 20 వేలు చెక్కు మరియు బ్యాంక్ లింకేజ్ క్రింద 681 సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ కు 74,83,00,000 చెక్కును, మరియు 4గురు %ాజ% స్వయం సహాయక సంఘం సభ్యులకు 11 ధర ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ మరియు వడ్డీ లేని ఉన్నతి రుణంతో జీవనోపాధి కల్పనకు



కోసం 7లక్షల చెక్కులను అందజేసిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మరియు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.. పెదకాకాని మండల పరిషత్ కార్యాలయంలో పెదకాకాని మండలం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 29 మందికి తైవాన్ స్ప్రేయర్ 21 మందికి విత్తనాలు గొర్రెలు ఒక్కొక్కరికి రోటవేటర్ మొత్తం 16 లక్షల సబ్సిడీ కలిగిన వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర కుమార్ మరియు పార్టీ నాయకులు అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## భీమదేవరపల్లి మండల్ లోని
## గాంధీ నగర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు



(జనం రిపోర్టర్) :భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు గత 30 సంవత్సరాల క్రితం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం ఏర్పడి 30 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ఎన్నో అవమానాలు అడ్డంకులు నిర్బంధాలు అరెస్టులు జైలు జీవితాలు గడిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంలో కొంతమంది మాదిగ బిడ్డలు అమరులైనారు అయినా షెడ్యూ కులాల వర్గీకరణ కోసం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసి ఈరోజు వర్గీకరణ సాధించుకున్న సుప్రీంకోర్టు ఎవరి రాష్ట్రం వాళ్లు షెడ్యూల్ కులాల వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిన దాన్ని కట్టుబడి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం



వర్గీకరణ చేసినందుకు మా గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు అందరము ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అటువంటి క్రమంలో మా గాంధీ నగర్ గ్రామంలో విజయోత్సవ ర్యాలీ చేసి మందకృష్ణ మాది అన్న చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు తాళ్ల పెల్లి రాజయ్య, తాళ్ల పెల్లి సారయ్య, కేతిరి లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి రవీందర్, తాళ్ల పెల్లిఆశీర్వాదం, తాళ్లపల్లికుమారస్వామి, తాళ్లపల్లి విద్యాసాగర్, తాళ్ల పెల్లి అరవింద్, తాళ్ల పెల్లి పవన్ కుమార్, తూముల శ్రీకాంత్, తాళ్ల పెల్లి అశోక్, డప్పు కళాబృందం, గ్రామ ప్రజలు

# గ్రామపంచాయతీ వర్కర్లకు జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలి



వనపర్తి జిల్లా ప్రతినిధి/ (జనం రిపోర్టర్) :గ్రామపంచాయతీ వర్కర్ల జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు సిరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల జీతాలు ఇవ్వాలని ,జీవో 51 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తి జిల్లా డిపిఓ కార్యాలయంలో డిమాండ్ సాధన కోసం తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలలో ఇచ్చిన పిలుపులో భాగంగా ఒక్కరోజు టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నామని వనపర్తి కార్యాలయ అధికారికి ఒక్కరోజు టోకెన్ సమ్మె నోటీసు అందజేశారు. సమ్మె నోటీసు ఇచ్చినట్టు ప్రతి మండల ఎంపీడీవోకు డిపిఓ కార్యాలయం నుండి సమాచారం ఇవ్వాలని అధికారి అధికారిని కోరారు. అధికారి తప్పకుండా ఎంపీడీవోలకు సమాచారం ఇస్తామని హామీ ఇచ్చారు.

## భారత రాజ్యాంగం రక్షణకు పోరాడుదాం
## రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్ పిలుపు




హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : భారతదేశంలో ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీ కరణ విధానాలతో కేంద్ర పాలకులు, తమ ప్రజా వ్యతిరేక పాలన విధానాల ద్వారా ,భారత జాతిని ,భారత రాజ్యాంగాన్ని, ప్రమాద పరిస్థితుల్లోకి తీసుకెళ్తున్నారని, ఈ ప్రమాదకరమైనటువంటి పరిస్థితుల నుండి దేశాన్ని, ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని కాపాడుకోవడానికి దేశంలో ప్రజాస్వామ్య వాదులంతా రాజకీయా లకు అతీతంగా ముందుకు రావాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం తెలంగాణ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కే.వి.ఎల్. పిలుపునిచ్చారు. బుధవారం రోజున హనుమకొండలోని అంబేద్కర్ స్టాచ్ వద్ద రాజ్యాంగాన్ని కాపాడుకుందాం దేశాన్ని రక్షించుకుందాం అని జరిగిన సమావేశమునకు ముఖ్యఅతిథిగా విచ్చే సిన ఏఐపిఎస్ఓ సమావేశం కెవిఎల్ మాట్లాడుతూ సూరత్ లో జరిగిన అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ కమిటీ సమావేశం పిలుపుమేరకు నేడు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం, మరియు శిలాఫలకం మీద చెక్కబడిన రాజ్యాంగం పీఠికముందుశాంతిసంఘీభావ సంగం నాయకులు సేవ్ నేషన్ సేవ్ కాన్స్టిట్యూషన్ నినాదాలు రాయబడిన బ్యానర్ను పట్టుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కే వివిఎల్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం సాధన కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నాడు భగత్ సింగ్ ,రాజగురు, సుఖదేవ్, మరియు కమ్యూనిస్టులు, అభ్యుదయవాదులు, స్వాతంత్ర సమరయోధులు, ఎనలేని త్యాగం చేశారని వారి త్యాగాలు వృధా కాకూడదని, నాటి స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో ఆ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని, అన్నారు. కేంద్రంలో ,దేశంలో శాస్త్రి యమైన ఆలోచనలను, సమ భావన ఆలోచనలు విస్మరించి కాషాయకరణ దేశం చేయటానికి కానీ ఈ దేశ ప్రజలంతా భారతదేశాన్ని ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని రక్షించాలని కోరుకుంటున్నారని తెలియజేశారు. ఇటీవల దేశంలో అసహనం మూక దాడులు మత విద్వేషాలు హెచ్చరిల్లిపోతున్నాయని ఇది దేశ ప్రజల ఐక్యతను దెబ్బతిస్తుందని తెలియజేశారు జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి నేదునూరి రాజమౌళి, మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ పరిపాలన కాలంలో దేశంలో అంతరాలు పెరిగిపోతున్నాయన్నారు పేదలు మరింత పేదలుగా తయారవుతున్నారని రాజ్యాంగ ఫలాలు పేదలకు అందడం లేదని అన్నారు. జిల్లా కార్యదర్శి మేడిపల్లి శోభన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, మానవ హక్కుల రక్షణ నేటి తరం మీదనే ఉన్నదని అన్ని వర్గాల ప్రజలు సమైక్యంగా ముందుకు రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో దొమ్మాటి ప్రవీణ్ కుమార్ అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లేరు వీరస్వామి, ఉపాధ్యక్షులు నిధి, శాంతి సంఘీభావ సంఘం నాయకులు శ్రీనివాస్, మంచాల రమాదేవి, వెంకట రాజం, సూర్యం, మధ్యల ఎల్లేష్, నాగరాజు, పల్లేరు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 31 వ వర్ధంతి.





పొన్నూరు (జనం రిపోర్టర్) :స్వాతంత్ర సమరయోధుడు అమరజీవి భూ పోరాట యోధుడు ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు గ్రహీత ఉత్తమ కమ్యూనిస్టు భారత కమ్యూనిస్టు పార్టీకి ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా 25 సంవత్సరాల పాటు పని చేసిన అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. పొన్నూరులో స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కామ్రేడ్ సెంటర్ రాజేశ్వరరావు 31 వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. చంద్ర రాజేశ్వరరావు 1914 జూన్ 6వ తేదీన రంగనాయకమ్మ సుబ్బయ్య గార్లకు కృష్ణా జిల్లాలోని మంగళాపురం గ్రామంలో జన్మించారని బందరులో చదువుకునే రోజుల్లో మహాత్మా గాంధీ పిలిపించిన స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ అయిన తర్వాత ఉత్తరప్రదేశ్ లోని బెనారస్ యూనివర్సిటీ నందు వైద్య విద్య అభ్యసించడానికి వెళ్లిన రాజేశ్వరరావు ఆ యూనివర్సిటీలో చదివే రోజుల్లోనే కమ్యూనిజం వైపు ఆకర్షితులైనారు. అక్కడే 25 మందితో కలిసి యంగ్ కమ్యూనిస్టు లీగ్ లో ఏర్పాటు చేశారని వైద్య విద్యను పూర్తి చేయకుండానే పార్టీ కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనడం జరిగింది .తెలంగాణలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా జరిగిన రైతాంగ సైదు పోరాటానికి నాయకత్వం వహించి పదివేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టడం జరిగిందని అన్నారు ఆయన ఆరోగ్యం క్షీణించి హైదరాబాదు నిమ్స్ ఆసుపత్రిలో ఉన్నప్పుడు ఆనాటి ప్రధానమంత్రి శ్రీ పీవీ నరసింహారావు ఢిల్లీలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ పాండేను హైదరాబాదు రాజేశ్వరరావు కి వైద్యం చేయమని పంపించారంటే రాజేశ్వరరావు పై ఎంత గౌరవం ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ట్రేడ్ యూనియన్ నాయకులు నరసింహారావు, అధ్యక్షత వహించగా ఆరేటి మాట్లాడుతూ సెంటర్ రాజేశ్వరరావు తన చివరి దశలో వ్రాసిన వీరు నామాలు ముఖ్యంశాలు ఒకటి నేను పరిపూర్ణమైన జీవితం అనుభవించాను. రెండు నేను ఎవరికి ఏమి ఇవ్వవలసిన అవసరం లేదు నేను ఎవరికీ బాకీ లేను మూడు నేను వ్రాసిన పుస్తకాలు లైబ్రరీలో పెట్టి పార్టీ క్యాడర్ చేత చదివించమన్నారు 4 డాక్టర్లు ఎంతగా ప్రయత్నించినా ఇక నేను బ్రతకను నాకు సేవలు చేసిన వైద్య సిబ్బందికి పార్టీ సభ్యులకు నా కృతజ్ఞతలు 5 ఇక నా ఒంటిపై బట్టలు జత చెప్పులు మిగిలాయి అవసరమైన వారికి ఇవ్వండి అంటూ ఆయన రాసిన ఆయన రాసిన వీలునామా ను ప్రతి రాజకీయ నాయకుడు తన గదిలో ఉంచుకోవాలని మాజీ ప్రధాని శ్రీ ఐ కే గుజరాల్ అని ప్రజాసేవకు అది ప్రామాణికమన్నారు ఈ కార్యక్రమంలో ఎస్.కె రసూల్ ఆదియ అత్యాల జాన్ కుమ్మరిగుంట సామెల్ కోట నరసింహారావు షేక్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పథకం పేద ప్రజలకు ఒక వరం....
### పొట్యాల ఎగ్లాస్పూర్ గ్రామం లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న అయోధ్య సింగ్ ఠాకూర్.....



రామగుండం(జనం రిపోర్టర్) :అంతర్గాం మండలం పొట్యాల ఎగ్లాస్పూర్ గ్రామం లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న అయోధ్య సింగ్ ఠాకూర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రం లో పేదల ఆకలి నీ గుర్తించి ప్రతి ఒక్కరి కి కడుపు నింపాలనే ఆలోచన తో, మన ప్రజా ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించడం జరిగింది. భారతదేశం లోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని ఇది ఒక చారిత్రాత్మక పథకం మన రాష్ట్రం లో ప్రారంభించారు. ప్రతి నెల ఒక్క ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందించటం జరుగుతుంది. రైతులకు 2 లక్షల రుణమాఫీ, సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ తో అందించాము అని



అన్నారు. అలాగే మహిళల కీ ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్ల విద్యుత్, గ్యాస్ సిలిండర్ 500 వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాము అని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ లో ఒక విప్లమా విప్లవాత్మక మార్పు తీసుకువచ్చిన మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఏఐటీయూసీ నాయకునికి పరామర్శ

అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్) :అమరచింత పట్టణానికి చెందిన ఏఐటీయూసీ జిల్లా నాయకులు మిషన్ భగీరథ కార్మికుడు రఘు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. చికిత్స నిమిత్తం ఆయనను పాలమూరు జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుతున్న రాగును బుధవారం మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు పట్టణ కార్యదర్శి భాస్కర్ పరామర్శించారు. మోకాళ్ళకు తీవ్ర గాయమై చికిత్స పొందుతున్న రఘుకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వర్గాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు.

## పెదకాకాని మండలంలో పెదకాకాని వెనిగండ్లలో దూళిపాళ్ల నరేంద్ర సుడిగాలి పర్యటన



పెదకాకాని(జనం రిపోర్టర్) :పెదకాకాని వెనిగండ్ల గ్రామంలో ఉన్న వాటర్ ప్లాంట్ ను అకస్మాత్తుగా తనిఖీ చేసే గ్రామ ప్రజలకు ఇచ్చు త్రాగునీటి విషయంలో ఎలాంటి అశ్రద్ధ వహించవద్దని అధికారులకు తగు సూచన చేసిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు, పెదకాకాని వెనిగండ్ల గ్రామంలో ఉన్న వెనిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( పి హెచ్ సి) హాస్పటల్ ఆవరణలో (ఆర్ అండ్ బి) శాఖ వారి 50 లక్షల నిధులతో హాస్పటల్ కు నూతన భవనమునకు శంకుస్థాపన చేసిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్.పెదకాకాని వెనిగండ్ల గ్రామంలో పది లక్షలు గ్రామపంచాయతీ నిధులతో సిసి రోడ్లను ప్రారంభోత్సవం చేసిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలోని హిందూ ముస్లింల స్మశాన వాటికలో 30 లక్షల మండల పరిషత్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్పెదకాకాని మండలం పెదకాకాని గ్రామం లో కొత్త సగరపాలెంలో 10 లక్షలు గ్రామపంచాయతీ నిధులు మరియు 2.50 లక్షలు మండల పరిషత్ నిధులు నుంచి నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారుపెదకాకాని మండలం పెదకాకాని గ్రామంలో కొత్త సగరపాలెం స్మశానం వాటికలో పొన్నూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముద్రబోయిన సూరిబాబు సొంత నిధులతో వారి తల్లిదండ్రులు వారి అత్తమామల జ్ఞాపకార్థం నిర్మించిన గాజు కోసం భవనమును ప్రారంభోత్సవం చేసిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు


## రేపల్లె నుండి లంకెవైన దెబ్బకు ఆర్టీసీ బస్సు నూతన ప్రారంభం

రేపల్లె, (జనం రిపోర్టర్) :ఈనెల 10వ తేదీ గురువారం నుండి రేపల్లె నుండి లంకెవానిదిబ్బకు వయా పెనుమూడి, చాట్రగడ్డ, పిరాట్లంక, గంగడి పాలెం మీదగా రేపల్లె డిపో నుండి నూతన సర్వీస్ ప్రారంభించబడినది. అని ఆర్టీసీ డిపో మేనేజర్ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బస్సు రేపల్లె నందు ఉదయం 5.30, 9.30 మరియు సాయంత్రం 6.10 లకు బయలుదేరును. తిరిగి లంకెవానిదిబ్బ నందు ఉదయం 7:00, 11:00 మరియు రాత్రి 7:40 ని. లకు బయలుదేరును. ప్రస్తుతం తిరుగుచున్న రేపల్లె లంకెవానిదిబ్బ (వయా నల్లూరుపాలెం, తుమ్మల ,మోళ్ల గుంట, గంగడిపాలెం) సర్వీస్ యధావిధిగా తిరుగును. ఈ సర్వీస్ రేపల్లె నందు ఉదయం 6:15 ,11:00 మధ్యాహ్నం 2:30, సాయంత్రం 6:15( గంగడి పాలెం వరకు) మరియు రాత్రి 9:30 గంటలకు బయలుదేరను. కావున ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఏపీఎస్ఆర్టీసీని ఆదరించవలసినదిగా సవినయముగా కోరుచున్నాము అని ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నార్పలలో ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 105 వ జయంతి వేడుకలు



నార్పల మండల(జనం రిపోర్టర్) : కేంద్రంలో గల ఆర్ డి టి ఫీల్డ్ ఆఫీసు నందు ఆర్డిటి సంస్థ సృష్టికర్త ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 105వ జయంతి వేడుకలను నార్పల మండల ఆర్డిటి ఏ టి ఎల్ ఎస్. రామాంజనేయులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆర్ డి టి డైరెక్టర్ తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్




అనంతపురం జిల్లాకు చేసిన సేవలను, పేదల అభివృద్ధికి తోడ్పడే విధంగా అందించే సంక్షేమ కార్యక్రమాల గురించి కొనియాడారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలను శింగనమల నియోజకవర్గం లోని పలు మండలాలలో ఆర్డిటి సమస్త వారు ఘనంగా నిర్వహించడం గమనార్హం. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లాకు 1969 వ సంవత్సరములో వచ్చారని, అప్పటినుంచి జిల్లాలో పలు పేదల అభివృద్ధి పథకాలతో పాటు, పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యనందించటంలోనూ, నిరుపేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టడంలోనూ, ఆధునిక వైద్యాన్ని ఉచితంగా పేదలకు అందచేయటంలోనూ తదితర అంశాలలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఎనలేని కృషి చేశారని ఆర్డిటి డైరెక్టర్ తిప్పేస్వామి మీడియాకు తెలిపారు. ఆర్ డీ టి సంస్థ సేవలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి నిరుపేదలకు, పేద విద్యార్థులకు, విద్య, వైద్య, పక్కా గృహాల నిర్మాణం తదితర రంగాలలో విస్తరించిందని ఆర్డిటి డైరెక్టర్ తెలిపారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ మరణించిన తర్వాత కూడా ఆయన ఎంతోమంది నిరుపేదల జీవితాలలో వెలుగులు నింపి ఎప్పటికీ జీవించే ఉంటారని తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచండి....

### సిఎండి బలరాం నాయక్ కి కాంట్రాక్టు కార్మిక సంఘాల జే.ఏ.సీ విజ్ఞప్తి....

### సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పై సానుకూలంగా స్పందించిన సిఎండి బలరాం నాయక్....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం ఏప్రిల్ 09 సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని సింగరేణి సి ఎం.డి ఎన్ బలరాం నాయక్ కి సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జె.ఎ.సి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీజేఎస్ నాయకులు ఎం. ఎల్. సి. కోదండరాం, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ల సహకారంతో వారి సమక్షంలో బుధవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సి ఎం. డి ఎన్ బలరాం నాయక్ ని జె. ఎ. సి ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేసి, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు, ఇతర సమస్యలపై చర్చించింది. ఈ సందర్భంగా కోదండరాం, జనక్ ప్రసాద్ లు సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులకు గత అనేక సంవత్సరాలుగా అన్యాయం జరుగుతుందని, అన్యాయాన్ని సరిచేయాలని వారి వేతనాలను పెంచేందుకు , వైద్య సదుపాయం సెలవులు , క్యాంటిన్, తదితర చట్టబద్ధ సౌకర్యాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిఎండి ని కోరారు. దీనిపై మాట్లాడుతూ.. సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులు శ్రమ ఉన్నదని వారి జీతాలను పెంచడానికి సింగరేణి యాజమాన్యం కూడా సిద్ధంగా ఉందని అన్నారు. ప్రస్తుతం జి.ఒ ప్రకారం వేతనాన్ని చెల్లిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం నూతన జి.ఒ ఇచ్చిన వెంటనే దానిని అమలు చేస్తామని అన్నారు. ఇ.ఎస్.ఐ అమలుకు డబ్బులు చెల్లించామని త్వరలోనే ఇఎస్ఐ సౌకర్యాన్ని కాంట్రాక్ట్ కార్మికులకు ప్రారంభిస్తామని , క్యాంటిన్ సౌకర్యం పండగ సెలవులు తదితర చట్టపరమైన సౌకర్యాలను అమలుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కోదండరాం , జనక్ ప్రసాద్ లు జోక్యం చేసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఎన్టిపిసి , ఐటిసి లతో సహా అనేక ప్రభుత్వ, ప్రైవేటు రంగ పరిశ్రమలలో జి.ఒ లకు అదనంగా 3 వేల నుండి 5 వేలవరకు వేతనాలను చెల్లిస్తున్నారని , కోల్ ఇండియాలో కూడా జి. ఒ కు అదనంగా రోజుకు 724 /- లు చెల్లిస్తున్నారని కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల విషయంలో సింగరేణి సానుకూలంగా ఉన్నందున సింగరేణిలో కూడా జి. ఒ కి అదనంగా వేతనాలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సి ఎం డి స్పందిస్తూ..జి.ఒ కి అదనంగా వేతనాలు చెల్లించె విషయమై అధ్యయన చేయించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామి ఇచ్చారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంపుదల కోసం సి ఎం డి ని కలిసి చర్చించిన కోదండరాం, జనక్ ప్రసాద్ లకు సింగరేణి సిఎన్ఎండి బలరాం నాయక్ కి జేఏసీ ధన్యవాదాలు తెలియజేసింది. జేఏసీ ప్రతినిధి బృందంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు, కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రసూరి శంకర్, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి, టిజెఎస్ నాయకులు వి.బాబు, మల్లెల రామనాథం తదితరులు ఉన్నారు.

## గ్రామం జయగిరిలో జల దానం కార్యక్రమం




హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం జయగిరిలో జన వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జల దానం దాత రేణు కుంట్ల దీపిక తన భర్త కీర్తిశేషులు రేణు కుంట్ల నవీన్ జ్ఞాపకార్థంగా దాతగా జలదాన కార్యక్రమం గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలవికాస మండల కోఆర్డినేటర్ అలువాల శోభ హాజరై ఆమె మాట్లాడుతూ ప్రతి ఎండాకాలంలో గ్రామస్తులకు, ప్రయాణికులకు, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో గ్రామంలోని దాతల సహకారంతో చలివేంద్ర కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది మరి అదే విధంగా ఇంత మంచి కార్యక్రమానికి దాతగా ముందుకు వచ్చిన రేణు కుంట్ల దీపికను అభినందించారు ప్రతి మనిషి ఏదో రూపంగా గ్రామ ప్రజలకు దాత గుణాన్ని చాటుకోవాలని మానవసేవే మాధవసేవ కనుక ప్రతి ఒక్కరూ దాదా గుణాన్ని కలిగి ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్స్ పుల్ల పద్మ, మహేశ్వరి, బాలవికాస మహిళలు రేణు కుంట్ల కోమల, ఐలమ్మ, నదునూరి మమత, సరోజన, ఆటో యూనియన్ సభ్యులు తాళ్ల పెల్లి రాజు, పరశురాములు, సాంబయ్య, బుర్ర బిక్షపతి, రేణు కుంట్ల రమేష్, మోహన్, బాలవికాసం మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయం ప్రాణ ప్రతిష్ఠ,


బుక్కరాయసముద్రం(జనం రిపోర్టర్) :ధ్వజారోహణం, మహా కుంభాభిషేక మహోత్సవాల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను.బుక్కరాయసముద్రం మండలం, రోటరీపురం గ్రామంలో నిర్మితమైన ఈ ఆలయానికి మా తల్లిదండ్రులు శ్రీమతి అలూరు నారాయణమ్మ , మరియు శ్రీ అలూరు సుంకి రెడ్డి , స్మృతిగా మా కుటుంబం తరపున రూ. 30 లక్షల పూర్తి వ్యయాన్ని భరించగలగడం మా అదృష్టంగా భావిస్తున్నాం.ఈ మహా ధార్మిక కార్యాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షించి, ప్రతీ చిన్న విషయాన్ని శ్రద్ధగా చూసుకొని, ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసిన నా అన్నగారు శ్రీ అలూరు రమణా రెడ్డి గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఆయన త్యాగం, శ్రమ, భక్తి నిజంగా మా కుటుంబానికి గర్వకారణం.ఈ సందర్భంగా గ్రామస్తులందరికీ, భక్తులకు మరియు బంధుమిత్రులందరికీ మనఃపూర్వక ఆహ్వానం ఈ మూడు రోజుల శ్రద్ధతో నిర్వహించబోయే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తప్పకుండా పాల్గొని భగవంతుని ఆశీర్వాదాలను పొందాలని ఆహ్వానిస్తున్నాను.ఈ ఆలయం తరతరాలుగా గ్రామానికి శాంతి, ఐక్యత, భక్తిశ్రద్ధల కేంద్రంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను.మనమంతా ఒక్కటై ఈ పుణ్యకార్యాన్ని విజయవంతం చేద్దాం!కార్యక్రమ వివరాలు:

## యూసుఫ్ నగర్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్



కోరుట్ల, ఏప్రిల్ 9 జనం రిపోర్టర్ : జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమ%శీ% లో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు. కోరుట్ల మండలం యూసఫ్ నగర్ గ్రామ ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేసి అనంతరం యూసఫ్ నగర్ నుండి తిమ్మాయ్యపల్లి గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించి, తిమ్మాయ్యపల్లి గ్రామ ప్రజల తో కలిసి ప్రతిజ్ఞ చేసి నుండి అయిలాపూర్ గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి స్వాతంత్రం కోసం పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ చరిత్రను నవతరాలకు గుర్తు చేయడానికి జై బాపు కార్యక్రమం చేపట్టిందని, అదేవిధంగా రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రను కూడా ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం విస్మరిస్తుందని మండిపడ్డారు. పేద ప్రజలు అనుభవిస్తున్న ఫలాలన్నీ కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లోనివే అని పేర్కొన్నారు. అందుకే జై భీమ్ జై సంవిధాన్ పేరుతో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, పెరుమండ్ల సత్యనారాయణ గౌడ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ ప్రియాంక, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, యువజన కాంగ్రెస్ నాయకులు గోపు సురేష్, కోరుట్ల మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన షేక్ గఫూర్ .



పొన్నూరు (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా ఐదో వార్డుకు చెందిన వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు షేక్ గఫూర్ వైఎస్ఆర్సిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ఆయన గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. గతంలో తెలుగుదేశం పార్టీలో కీలక పదవులు చేపట్టి దశాబ్దాలు గా పార్టీకి నమ్మకస్తుడిగా సేవ చేసి 2014 అనంతరం తెదేపా వ్యతిరేక పాలనకు నిరసనగా వైఎస్సార్సీపీకి ఆకర్షితుడై 2019 సార్వత్రిక ఎన్నికల ముందు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పొన్నూరు లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. అప్పటినుంచి వైయస్సార్ పార్టీలో పొన్నూరు పట్టణం నుంచి కీలకంగా వ్యవహరించారు. 2024 లో వైఎస్ఆర్ పార్టీ ఓటమి చవిచూడటం ఓ పక్క అనారోగ్యం పాలవటం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనలేకపోవటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన బహిర్గతంగా వెల్లడించారు. వైయస్సార్ పార్టీకి నాకు ఇకనుండి ఎటువంటి సంబంధం లేదని తన అనారోగ్య దృష్ట్యా పార్టీ వీడుతున్నానని స్పష్టం చేశారు. సీనియర్ నాయకుడు షేక్ గఫూర్ వైయస్సార్ పార్టీకి రాజీనామా చేయటం పట్టణంలో వైసిపికి పెద్ద ఎదురుదెబ్బనని రాజకీయ విశ్లేషకులు తమ అనుభవాన్ని వ్యక్తం చేశారు.

## మొగల్తూరు మత్స్య సొసైటీ ఏకగ్రీవం.



మొగల్తూరు, ఏప్రిల్9.జనం రిపోర్టర్: మొగల్తూరు మత్యకార సహకార సంఘం ఎన్నిక బుధవారం ఏకగ్రీవం అయ్యింది. మొగల్తూరు పంచాయతీ పరిధిలోని పెద్ద పల్లవపాలెం, గుంటపల్లవపాలెం, గరువుపల్లవపాలెం, రామలబంద గరువుకు చెందిన 717 మంది సభ్యులు కలిగియున్న సభ్యులందరూ ఈఎన్నికల్లో పాల్గొన్నారు. గరువుపల్లవపాలెంకు చెందిన మోకా ఏడుకొండలు అధ్యక్షుడుగా, కార్యదర్శిగా కొల్లాటి ముత్యాలరాజు(బండయ్య), సభ్యులుగా బర్రి పెద్దిరాజు, కొల్లాటి భోగరాజు, మోకా రాంబాబు, కర్రి భాస్కరరావు, మల్లాడి వెంకటేశ్వర్లు, వాటాల లక్ష్మణస్వామి, సోమరాజులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ఎల్ఎల్ఎన్ రాజు, మత్యఖాధికారి కె.భారతిలు ప్రకటించి ధృవీకరణ పత్రాలను అందించారు. ఎన్నికైన సభ్యులు పదవీకాలం ఐదు సంవత్సరాలు ఉంటుందని అధికారులు వివరించారు. నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా మత్స్య సహకార సంఘ అధ్యక్షులు మైల వసంతరావు ,మండల టీడీపీ అధ్యకుడు గుబ్బల నాగరాజు, కొల్లాటి గోపి, కలిదిండి.కుమార్ బాబు,మామిడిశెట్టి సత్యనారాయణ, వాతాడి .కనకరాజు ,బర్రె ఏడుకొండలు, దొంగ స్వామి, వాటాల. కృష్ణ మూర్తి,, బొల్లా.చంటి కొప్పాడ నాగరాజు, వాటాల,దుర్గరాజు, ముక్కు .పుల్లయ్య నాయుడు, దూసనపూడి.కోటి, బర్రె.రామస్వామి, లక్కు బాబి, దూసనపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు


## ఎం ఎం యూత్



పొన్నూరు(జనం రిపోర్టర్) : ముస్లిం నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉండి చేయూతనందిస్తుందని ఎం ఎం యూత్ తెలిపింది. పట్టణంలోని మసాలా గుగ్గిళ్ళు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న షేక్ జాకీర్ హుస్సేన్ కుమార్తె వివాహానికి బీరువా బహుకరించి మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎం ఎం యూత్ ఆధ్వర్యంలో వైసిపి జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు చేతుల మీదగా బీరువాను అనుబహూకరణ చేశారు. ఈ సందర్భంగా ఎం ఎం యూత్ వారు మాట్లాడుతూ పట్టణంలోని నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడంలో ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎంఎం యూత్ వారిని ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు అభినందించారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు పట్టణ అధ్యక్షుడు ఎంఏ మహమ్మద్, అంజుమన్ కమిటీ గౌరవ అధ్యక్షులు షేక్ మహమ్మద్( మాము), మొల్ల నసరుద్దీన్ భాష, షేక్ పీరు, నాగూరు, జానీ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని సిరి కేక్స్ అండ్ మోర్ దుకాణ నిర్వాహకుడికి రామగుండం నగర పాలక సంస్థ ఇరవై వేల రూపాయల జరిమానా....






రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ గడువు తేదీ దాటిన ముడి పదార్థాలతో అపరిశుభ్ర వంటశాలలో కేకులు , స్వీట్లు తయారు చేస్తూ నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులలో విక్రయిస్తున్న గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని సిరి కేక్స్ అండ్ మోర్ దుకాణ నిర్వాహకుడికి రామగుండం నగర పాలక సంస్థ ఇరవై వేల రూపాయల జరిమానా విధించింది. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశాల మేరకు బుధవారం నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా ఏనాడో కాలం చెల్లిన రసాయనాలు ,ఇతర పదార్థాలతో కేకులు , స్వీట్లు తయారు చేస్తున్నట్లు గుర్తించి జరిమానా విధించారు. చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసి బీసీ రుణాలపై ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 9 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఓసి బీసీ రుణాలపై ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు అధ్యక్షతన రాజవొమ్మంగి,జడ్డంగి బ్యాంకు మేనేజర్స్ సమక్షంలో రుణాల మంజూరు కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు అప్లై చేసుకొన్న ఓసి బీసీ అభ్యర్థులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ రుణాలు మంజూరు పై ఓసి బీసీ వర్గాల అభ్యర్థులను పారదర్శకంగా ఎంపిక చేసినట్లు తెలిపారు ఎంపిక చేసిన అభ్యర్థులకు తొందరలోనే రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఇరు బ్యాంకుల మేనేజర్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అప్లైచేసుకొన్న ఓసి బీసీ అభ్యర్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## డీజే సౌండ్.. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కేసు నమోదు

### గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. డీజే సౌండ్.. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కేసు నమోదు

హైదరాబాద్ : గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 6వ తేదీన శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా.. ఎమ్మెల్యే రాజాసింగ్ డీజే వినియోగించినందుకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌తో పాటు మరో ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు మంగళ్‌హాట్ పోలీసులు పేర్కొన్నారు.డీజే సౌండ్స్ పరిమితికి మించి హై వాల్యూంలో పెట్టారని పోలీసులు తెలిపారు. ఇందుకోసం కనీసం పోలీసుల నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదని పేర్కొన్నారు. ఇక శోభాయాత్ర సందర్భంగా పోలీసులను ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులు అసభ్య పదజాలంతో దూషించారని గుర్తు చేశారు. ఎఫ్ఐఆర్‌లో రాజాసింగ్‌తో పాటు మాజీ మంత్రి ఆనంద్ సింగ్, ఎంపీ అభ్యర్థి భగవంత్ రావు పేర్లు నమోదు అయ్యాయి. నిర్వాహకులు ధ్వని నిబంధనలను పాటించడంలో విఫలమయ్యారని, దీనివల్ల ప్రజలకు అంతరాయం ఏర్పడిందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు పేర్కొన్నారు.

## ద్రవ్యోల్బణం నుంచి ఊరట దక్కేనా..? ఆర్‌బీఐ గవర్నర్ ఏం చెప్పారంటే..?

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాను బుధవారం రిజర్వ్ బ్యాంక్ 4.2 శాతం నుంచి 4శాతానికి తగ్గించింది. మెరుగైన వ్యవసాయ ఉత్పత్తి, ముడి చమురు ధరల తగ్గుదలను దృష్టిలో పెట్టుకొని సెంట్రల్ బ్యాంక్ ఈ చర్యలు తీసుకున్నది. = ద్రవ్యోల్బణం నుంచి ఊరట దక్కేనా..? ఆర్‌బీఐ గవర్నర్ ఏం చెప్పారంటే..? ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాను బుధవారం రిజర్వ్ బ్యాంక్ 4.2 శాతం నుంచి 4శాతానికి తగ్గించింది. మెరుగైన వ్యవసాయ ఉత్పత్తి, ముడి చమురు ధరల తగ్గుదలను దృష్టిలో పెట్టుకొని సెంట్రల్ బ్యాంక్ ఈ చర్యలు తీసుకున్నది. వినియోగదారుల ధరల సూచిక (%జూ×%) ఆధారిత ప్రధాన రిటైల్ ద్రవ్యోల్బణం రేటు 2025 జనవరి-ఫిబ్రవరి కాలంలో 1.6 శాతం పాయింట్లు తగ్గి.. 2024 డిసెంబర్‌లో 5.2 శాతం నుంచి 2025 ఫిబ్రవరిలో 3.6 శాతానికి తగ్గింది. ఫిబ్రవరిలో ఆహార ద్రవ్యోల్బణం 21 నెలల కనిష్ట స్థాయి 3.8 శాతానికి తగ్గింది.2025-25 ఆర్థిక సంవత్సరం మొదటి ద్వైమాసిక ద్రవ్య విధానాన్ని ప్రకటిస్తూ.. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. ఆహార ద్రవ్యోల్బణం రేటు నిర్ణయాత్మకంగా సానుకూలంగానే ఉందని తెలిపారు. మెరుగైన వాతావరణం కారణంగా కూరగాయల ధరలు గణనీయంగా మెరుగుపడ్డాయని.. ద్రవ్యోల్బణం విషయంలో, ఆహార ద్రవ్యోల్బణంలో ఊహించిన దానికంటే వేగంగా తగ్గుదల ఉపశమనం ఇచ్చినప్పటికీ.. ప్రపంచ అనిశ్చిత నేపథ్యంలో జాగ్రత్తగా ఉన్నట్లు పేర్కొన్నారు. రబీ పంటలకు సంబంధించిన అనిశ్చిత గణనీయంగా తగ్గిందని, రెండవ ముందస్తు అంచనాలు గోధుమ ఉత్పత్తి రికార్డు స్థాయిలో ఉంటుందని, ప్రధాన పప్పుధాన్యాల ఉత్పత్తి సైతం గత సంవత్సరం కంటే ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కారణంగా ఆహార ద్రవ్యోల్బణం శాశ్వతంగా తగ్గుతుందని అంచనా వేస్తున్నట్లు గవర్నర్ చెప్పారు.ద్రవ్యోల్బణాన్ని తగ్గడంలో ముడి చమురు ధరల తగ్గుముఖం పట్టడం సైతం కీలకమైందని ద్రవ్య విధాన కమిటీ (%వీూజ%) తన 2025-26 తీర్మానంలో పేర్కొంది. మరోవైపు, ప్రపంచ మార్కెట్లో అనిశ్చితులు కొనసాగుతాయని, ప్రతికూల వాతావరణ సంబంధిత సరఫరా అంతరాయాలు తిరిగి తలెత్తే అవకాశం ఉందని భావిస్తున్నారు. దాంతో ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంటుందని.. సాధారణ రుతుపవనాలు సమయంలో సాధారణ వర్షాపాతం ఉంటుందని ఆర్‌బీఐ గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించండి

## చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా ఇతర రంగాలకు నిధులు మళ్లించకుండా పక్కాగా అమలు పర్చాలి!

నార్పల(జనం రిపోర్టర్) :,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కేశవ రెడ్డి, గిరిజన సమైక్య రాష్ట్ర కార్యదర్శి వై యల్ రామాంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా పి యల్ రామాంజనేయులు మాట్లాడుతూప్రతి ఉపాధి కూలీకి రోజుకి 700 రూపాయలు, 200 రోజులు పనిదినాలు కల్పించాలి. ఉపాధి భృతి గా ప్రతి కూలీకి ఏడాదికి 12 వేల రూపాయలు అందించాలి.ఏప్రిల్ 21.22, తేదీల్లో బండ్లపల్లి నుండి అనంతపురం వరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యమ్ యూ) ఆధ్వర్యాన కష్టజీవుల పాదయాత్ర కార్యక్రమం ఉంటుంది.2005 లో యూపీఏ కేంద్ర ప్రభుత్వం వామపక్ష పార్టీల మద్దతుతో వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు దీర్ఘకాలిక ఆందోళనా పోరాటాల ఫలితంగా గ్రామీణ పేదకష్టజీవులు పనులు లేక వలసలు,ఆకలిచావులు నివారించేందుకు సంవత్సరంలో 100 రోజులు పనులు గ్యారంటీ కల్పించే లక్ష్యంతో పార్లమెంట్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చేయబడి పథకంగా (ఎం జి ఎన్ ఆర్ ఈ జిఎస్) రూపొందించబడి 2006,ఫిబ్రవరి 2 వ తేదీన అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ, స్వర్గీయ ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి అమలులోకి తీసుకురావడం జరిగింది. గ్రామీణ పేదలకు ఓ వరంగా భావించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి గ్రామీణ పేదలలో మాలాంటి సంఘాలు విస్తృత ప్రచారం చేయడం జరిగింది. ఫలితంగా ఈ పథకాన్ని ఉపయోగించుకొని పేదలు తమ జీవితాలలో కొంతమేరకు ఆర్థిక వెసులుబాటు కల్పించుకుంటున్నారు.ఈ చట్టం అమలులో గ్రామీణ పేదల సంఘాలు అప్రమత్తమై ఆచరణ సాధ్యం కాని నిబంధనలు, అరకొర బడ్జెట్ కేటాయింపులు, నీరుగార్చే విధానాలకు వ్యతిరేకంగా, చట్టం రక్షణకు నేటికీ పోరాడుతూనే ఉన్నాము. ఈ చట్టం పక్కాగా అమలు జరిగితేనే పేదలకు ఉపాధి,మరియు గ్రామీణాభివృద్ధి జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వం ఈ చట్టానికి బడ్జెట్ లో 4 లక్షల 60 వేల కోట్లు కేటాయించవలసి ఉండగా,యేడాదికి,యేడాది తగ్గిస్తూ ఈ యేడాది కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించింది. అరకొర కేటాయింపులు వల్ల ఉపాధి కూలీలకు పనులు కల్పించడానికి డబ్బులు సరిపడవు. పనులు కల్పించకపోవడం వల్ల ఏటా వలసలు పెరుగుతున్నాయి. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వలసలు తీవ్రమవుతున్నా,నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని నిర్వీర్యం చేసి,నీరుగారుస్తూ చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా, వ్యవసాయానికి అనుసంధానించాలనే దుష్ట,నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా, చట్టాన్ని రక్షించుకోవడం కోసం తమ బాధ్యతగా పోరాటాలకు సిద్ధం



అవుతున్నాం.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ సంవత్సరం బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఉపాధి హామీ పై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక చర్యలకు నిరసనగా 21.22 తేదీల్లో అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లి గ్రామం నుండి అనంతపురం వరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం , బికేయంయు ఆధ్వర్యంలో క్రింది డిమాండ్ల సాధన కోసం గ్రామీణ కష్ట జీవుల పాదయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. రెండు రోజులు పాటు జరిగే ఈ పాదయాత్ర కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకత్వం పాల్గొంటున్నది. రెండవ రోజు అనంతపురం పట్టణంలో టవర్ క్లాక్ దగ్గర గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బహిరంగ సభ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, తో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులను ఆహ్వానించడం జరిగింది. రెండు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమానికి మీ వంతు తోడ్పాటును అందించగలరు. ఈ కార్యక్రమలో ఉపాధి కూలీలు, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా. మీ ద్వారా కోరుచున్నాము. 1) ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించి వలసలు ఆపాలి. ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయరాదు. 2) మెటీరియల్ కాంపోనెంట్ ను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. పథకంలో నిధులు పక్క దారి పట్టించరాదు. కూలీల భద్రత కోసమే వచ్చిన ఈ పథకంలోని నిధులన్ని వారికే కేటాయించాలి. 3) కుటుంబ జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా ప్రతి వయోజనుడికి విడిగా జాబ్ కార్డు ఇవ్వాలి. పని అడిగిన వారికి 200 రోజులుపని దినాలు కల్పించాలి. రోజు కూలి 700 రూపాయలు ఇవ్వాలి. 4) ప్రతి గ్రూపుకు పని కల్పించాలని,పని కల్పించకపోతే ఉపాధి బృతిగా సంవత్సరములో ప్రతికూలీకి 12 వేల రూపాయలు అందించాలి. 5) ఉపాధి హామీలో యంత్రాలను,కాంట్రాక్టర్ల ను నిషేధించాలి. వంద రోజులు పని పూర్తి చేసుకున్న ప్రతి గ్రూపుకు పథకంలో చూపెట్టిన విధంగా ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వాలి. పని ప్రదేశాలలో టెంట్లు, మెడికల్ కిట్లు త్రాగునీరు అందుబాటులో ఉంచాలి. ఎండాకాలంలో మజ్జిగ సరఫరా చేయాలి. 6) రెండు పూటలా పని విధానం తీసి వేయాలి. సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలి. 7) మేట్ల వ్యవస్థ తీసుకువచ్చి వారికి గుర్తింపు కార్డులు అందజేసి రోజుకు అయిదు రూపాయలు పారితోషకం ఇవ్వాలి. 8) చేసిన పనికి పే స్లిప్పులు ఇవ్వాలి. పోస్ట్ ఆఫీస్ ల ద్వారా వారంలో బిల్లులు చెల్లించాలి. 10 వారాలుగా పెండింగ్ లో ఉన్న పాత బకాయిలు తక్షణం విడుదల చేయాలి. 9) పని ప్రదేశంలో ప్రమాదాల్లో మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి. వడదెబ్బ గాయాల పాలైతే మెరుగైన ఆరోగ్య సేవలు అందించి కోలుకునే వరకు ఉపాధి వేతనాలు అందించాలి. 10) ఉపాధి హామీలో పని చేసే క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ పక్షపాతాలు ఆపాలి. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి. 11) ఉపాధి హామీ పనులపై ప్రతి గ్రామంలో మైక్ ప్రచారం జరగాలి. గ్రామ సభల్లో పనులు ఎంపిక చేసి బహిరంగంగా వెల్లడించాలి. సామాజిక తనిఖీ పక్కాగా నిర్వహించాలి. 12) మండల స్థాయిలో వ్యవసాయ కార్మిక సంఘాలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలి. 13) ఉపాధి హామీలో రాష్ట్ర మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి అందులో వ్యవసాయ కార్మిక సంఘాల ప్రతినిధులను చేర్చాలి. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్,సహాయ కార్యదర్శి చేపల రామాంజనేయులు పాల్గొనారు.

## కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన తీసుకుంటాము ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





సింగనమల(జనం రిపోర్టర్) :మండల కేంద్రంలో శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ బీసీ మహిళల కోసం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మహిళలకు ఆశాజ్యోతి గా నిలబడింది. ఈ యువ ఎమ్మెల్యే ఈ శుభకార్యాన్ని ప్రారంభించేముందు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్, రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనివలన ప్రతి మహిళల్లో నైపుణ్యత పొంది వారి అభివృద్ధికి తోడ్పడుతుందని, అదేవిధంగా అంగన్వాడి సెంటర్ను, ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఆసుపత్రిలో వ్యాక్సిన్ నిల్వ ఉంచడానికి దాత ఇచ్చిన ఫ్రిజ్ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలు రంగాల ప్రభుత్వ అధికారులు, మహిళలు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

### పట్నం నాగేష్ విరాళంగా అందించిన ఫ్రిజ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే




శింగనమల మండల (జనం రిపోర్టర్) :కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం వైద్యులు మరియు వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో వున్న స్పెషలిస్ట్ డాక్టర్లు అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వైద్యశాలలో ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వైద్య సిబ్బందికి తెలియజేశారు. అనంతరం టిడిపి నాయకులు పట్నం నాగేష్ 30 వేలు విలువచేసే ఫ్రిజ్ ని ప్రభుత్వ ఆసుపత్రికి విరాళంగా అందించిన ఫ్రిజ్ ను ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మరియు



వైద్యులు,వైద్య సిబ్బంది ఫ్రిజ్ దాత పట్నం నాగేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఫ్రిజ్ అందుబాటులోకి రావడంతో మరిన్ని మందులను భద్రపరుచు కోవచ్చని వైద్య సిబ్బంది తెలియజేశారు.అనంతరం వారు పట్నం నాగేష్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ ,డాక్టర్ ప్రవీణ్ ,డాక్టర్ ఆంజనేయులు నాయక్ , డాక్టర్ పుష్పలత మరియు వైద్య సిబ్బంది పలు శాఖల అధికారులు,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయం ప్రాణ ప్రతిష్ఠ,





బుక్కరాయసముద్రం(జనం రిపోర్టర్) :ధ్వజారోహణం, మహా కుంభాభిషేక మహోత్సవాల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను.బుక్కరాయసముద్రం మండలం, రోటరీపురం గ్రామంలో నిర్మితమైన ఈ ఆలయానికి మా తల్లిదండ్రులు శ్రీమతి అలూరు నారాయణమ్మ , మరియు శ్రీ అలూరు సుంకి రెడ్డి , స్మృతిగా మా కుటుంబం తరఫున రూ. 30 లక్షల పూర్తి వ్యయాన్ని భరించగలగడం మా అదృష్టంగా భావిస్తున్నాం.ఈ మహా ధార్మిక కార్యాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షించి, ప్రతీ చిన్న విషయాన్ని శ్రద్ధగా చూసుకొని, ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసిన నా అన్నగారు శ్రీ అలూరు రమణా రెడ్డి గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఆయన త్యాగం, శ్రమ, భక్తి నిజంగా మా కుటుంబానికి గర్వకారణం.ఈ సందర్భంగా గ్రామస్తులందరికీ, భక్తులకు మరియు బంధుమిత్రులందరికీ మనఃపూర్వక ఆహ్వానం ఈ మూడు రోజుల శ్రద్ధతో నిర్వహించబోయే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తప్పకుండా పాల్గొని భగవంతుని ఆశీర్వాదాలను పొందాలని ఆహ్వానిస్తున్నాను.ఈ ఆలయం తరతరాలుగా గ్రామానికి శాంతి, ఐక్యత, భక్తిశ్రద్ధల కేంద్రంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను.మనమంతా ఒక్కటై ఈ పుణ్యకార్యాన్ని విజయవంతం చేద్దాం!కార్యక్రమ వివరాలు:09.04.2025, బుధవారంలి శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ఆరోహణము, పూజా కార్యక్రమాలు10.04.2025, గురువారంలి శ్రీ సీతారాముల వారికి అభిషేకము11.04.2025, శుక్రవారం విఖ్యాత పండితుల ఆగమ శాస్త్ర ప్రమాణాలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మరియు సాయంత్రం కళ్యాణోత్సవం12.04.2025, శనివారం శ్రీ సీతారాముల వారి గ్రామోత్సవ

## రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత

## పోరెడ్డి మహేందర్ రెడ్డి




హాసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) : హాసన్ పర్తి మండలంలోని సుధన్ పల్లి, నాగారం, సీతా నాగారంలో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని వర్ధన్నపేట శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత విశ్రాంత ఐపిఎస్ అధికారి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు రాజ్యాంగ పరిరక్షణ యాత్ర హాసన్ పర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల ఇన్చార్జ్ బంక సరళ మహేందర్ రెడ్డి హాజరై ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం రాజ్యాంగం రాజ్యాంగం రాజ్యాంగం అంటే ఏమి రాదు రామ్.రామ్.రామ్.రామ్ అంటే పుణ్యం వస్తుందని రాజ్యాంగాన్ని హేళన చేసిన అమిత్ షా రాజ్యాంగాన్ని అనగా తొక్కాలని చూస్తున్నారు భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మరియు మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని పేర్కొన్నారుఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ శాంతి సందేశం అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మరియు మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు దేశవ్యాపర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు అవగాహన కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారుఈ కార్యక్రమంలో. బ్లాక్ అద్యక్షులు తంగేళ్లపల్లి తిరుపతి ,లక్ష్మారెడ్డి,జోరుక పూల,రామంచ దయాకర్, బిగుళ్ల సురేష్,వీర సుధాకర్, పల్లె దయాకర్,శ్రీనివాస్ రెడ్డి, మంద రాజు,డీలర్ రాజు, గౌరురాజి రెడ్డి,కూకట్ల రమేష్, దవ రవి, బండ చంటి రెడ్డి, నక్క రవి, అన్వర్, బండారి మొగిలి,సందరాజుసంతోష్, నందిపాక భాస్కర్, ఎర్ర ప్రకాష్ మదన్ గౌడ్, శ్రీరామ్, రామంచ ఐలయ్య, తిరుపతి రెడ్డి, కేతపాక రాజు,అరుణ, బొక్క చిరంజీవి, గట్ల సాంబయ్య, దుర్గయ్య, స్వాతి, భవాని, ఆల్ల దేవేందర్,నరేష్, యుగంధర్, కన్నెబోయిన కుమార్, బండారి స్వర్ణ, మేకల రాజయ్య, కుమార్, దేవేందర్, మల్లన్న, భాస్కర్,శంకర్, శ్రీకాంత్,గొర్రె కిరణ్, పుల్ల రవి,సురేందర్ రెడ్డి.నితిన్ రెడ్డి, అనిల్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## బడుగు బలహీన వర్గాల,ఆశాజ్యోతి డాక్టర్, ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్, గారి 105వ జయంతి సందర్భంగా



గార్లదిన్నె మండలం(జనం రిపోర్టర్) : కొప్పలకొండ గ్రామంలో అనంత జిల్లా ఆప్తుడు వికలాంగుల ఆత్మబంధువు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిట పెన్నిధి డాక్టర్ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గారి 105 జయంతి చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పుల్లన్న అరుణోదయ మండల సమైక్య ఎగ్జిక్యూటివ్ నెంబర్ గంగ రత్నమ్మ రామాంజనమ్మ ఉమాదేవి సాలమ్మ కాలనీవాసులు తదితరులు పాల్గొనడం జరిగినది

## శ్రీవేంకటేశ్వర స్వామి 12వ వార్షికోత్సవాలకు మంత్రి సవితమ్మ ను ఆహ్వానించిన ఆలయ ధర్మకర్తలు



మడకశిర (జనం రిపోర్టర్) : రోళ్ల మండలంలో కొత్త తిరుపతి గా నెలకొన్న కొత్తపాళ్యం శ్రీవేంకటేశ్వర స్వామి 12 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్నాశ్రీవారికుంభాభిషేకానికిరావాలని ఆలయ వ్యవస్థాపకులు గోవిందరాజు,మడకశిర షిర్డీ సాయిబాబా దేవాలయ ధర్మకర్త విశ్రాంత ఉద్యోగి చంద్రశేఖర్రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, కరపత్రాలు ఇచ్చి బుధవారం పెనుకొండ లో మంత్రి సత్యసవితమ్మను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షికోత్సవాలకు ఆహ్వానించారు.సందర్భంగా కుంభాభిషేకం చేయడానికి శ్రీకారం చుట్టామని తప్పకుండా రావాలని మంత్రిని ఆహ్వానించిన ఆలయ ధర్మకర్త గోవిందరాజులు,మడకశిర షిర్డీ సాయిబాబా ధర్మకర్త విశ్రాంత ఉద్యోగి చంద్రశేఖర్ రెడ్డి బిజెపి కిషన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు యనమల రామక్రిష్ణ తదితరులు ఉన్నారు

## తైవాన్‌లో భూకంపం.. రిక్టర్ స్కేల్‌పై 5.0 తీవ్రతతో ప్రకంపనలు..!



, సిటీ ఇంచార్జ్,హైదరాబాద్, ఏప్రిల్ 09 :(జనం రిపోర్టర్) : వరుస భూకంపాలు తైవాన్‌ను వణికించాయి. దాంతో రాజధాని తైపీ సిటీలో భయానక వాతావ రణం నెలకొన్నది. రిక్టర్ స్కేల్‌పై 5..0 తీవ్రతతో భూకంపం సంభవించినట్లుగా ఆ దేశ వాతావరణ శాఖ పేర్కొంది. భూకంపంతో తైపీలో కొద్ది సెకన్ల పాటు భూమి కంపించగా.. జనమంతా భవనాల నుంచి బయటకు పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్‌పై 5 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం తెలిపింది. ఈశాన్య తీరంలోని యిలాన్‌కు ఆగ్నేయంగా 21 కిలోమీటర్ల దూరం.. భూమికి 69 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం గుర్తించినట్లు పేర్కొంది. ఈ నెల ఈ నెల 3, 4 తేదీల్లోనూ భూకంపాలు వచ్చిన విషయం తెలిసిందే.మార్చి 28న థాయిలాండ్, మయన్మార్‌లో భారీ భూకం పం విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనలో వేలాది మంది మృతి చెందాడు. 7.7 తీవ్రతతో వచ్చిన భూకంపం తీవ్ర నష్టాన్ని కలిగించింది. అనేక ప్రాంతాల్లో విద్యుత్, టెలిఫోన్ సేవలకు అంతరా యం కలిగించింది. రోడ్లు, వంతెనలు దెబ్బతిన్నాయి. భూకంపంలో మరణించిన వారి సంఖ్య 3,600 కు చేరిందని.. 5,017 మంది గాయపడ్డారని సైనిక ప్రభుత్వ ప్రతినిధి మేజర్ జనరల్ జా మిన్ తున్ తెలిపారు. 160 మంది గల్లంతయ్యారు. 20 దేశాల నుంచి 1,738 మంది సిబ్బంది సహాయక చర్యల్లో మాకు సహాయం చేస్తున్నారని మయన్మార్ తెలిపింది. 653 మంది ప్రాణాలతో బయటపడిన వారిని గుర్తించి సహాయం అందించేందుకు సిబ్బంది సహకారం అందించారన్నారు.

# రెపో రేట్లు తగ్గించిన ఆర్బీఐ



, సిటీ ఇంచార్జ్, హైదరాబాద్, ఏప్రిల్ 09 :(జనం రిపోర్టర్) : భారత రిజర్వ్ బ్యాంకు బుధవారం దేశ ప్రజలకు మరోమారు తీపి కబురు చెప్పింది. ఇప్పటికే గత త్రైమాసిక సమీక్షలో భాగంగా 3 నెలల క్రితం వడ్డీ రేట్లను తగ్గించిన రిజర్వ్ బ్యాంకు తాజాగా బుధవారం నాటి త్రైమాసిక సమీక్షలోనూ వడ్డీ రేట్లను మరింతగా తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రెపో రేటును గతంలో 0.25 శాతం తగ్గించిన సెంట్రల్ బ్యాంకు ఈ సారి కూడా అదే వైఖరిని కొనసాగిం చింది. బుధవారం నాటి సమీక్షలో రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఫలితంగా రెపో రేటు తాజా తగ్గింపు తర్వాత 6 శాతానికి పరిమితమైంది.రెపో రేటు తగ్గితే సాధారణంగా వడ్డీ రేట్లు తగ్గుతాయి కదా. ఇదివరకే ఓ మోస్తరు వడ్డీ రేట్లు తగ్గగా%ె%తాజా నిర్ణయంతో ఆ వడ్డీ రేట్లు మరింతగా తగ్గనున్నాయి. ప్రత్యేకించి తాజా రెపో రేటు తగ్గింపు కారణంగా గృహ రుణాల వడ్డీ రేట్లు భారీగానే తగ్గే అవకాశాలున్నట్లు సమాచారం. ఆర్బీఐ తాజా నిర్ణయంతో గృహ రుణాల వడ్డీ రేట్లు 8 శాతం కంటే దిగివస్తాయన్న విశ్లేషణలు సాగుతున్నా యి. అదే సమయంలో సాధారణ రుణాల వడ్డీ రేట్లలోనూ తగ్గుదల ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రెండు వరుస త్రైమాసి కాల్లో రెండు పర్యాయాలు రెపో రేటును 0.25 మేర తగ్గించిన ఆర్బీఐ వడ్డీ రేట్లు దిగి రావడానికి దోహదం చేసిందని చెప్పాలి. మొన్న టిదాకా రిజర్వ్ బ్యాంకు గవర్నర్ గా శక్తికాంత దాస్ కొనసాగితే%ె% ఆయన గవర్నర్ గా ఉన్నంత కాలం రెపో రేటు దగ్గిన దాఖలానే కనిపించలేదు. దాస్ హయాంలో ఎప్పుడు ఆర్బీఐ త్రైమాసిక సమీక్ష జరిగినా%ె% వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు లేదన్న వార్తలే వినిపించాయి. అయితే 3 నెలల క్రితం దాస్ స్థానంలో రాజీవ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకు గవర్నర్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. వచ్చీ రావడంతోనే తన తొలి త్రైమాసికంలోనే రెపో రేటును 0.25 తగ్గించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసిన మల్హోత్రాతన రెండో త్రైమాసిక సమీక్షలోనూ అదే జోరును కొనసాగించారు. వడ్డీ రేట్లను తగ్టించడం ద్వారా మరింత మేర రుణాలను విడుదల చేస్తూ బ్యాంకులు మరింత మేర ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంది. అదే సమయంలో జనానికి కూడా మరింత మేర రుణాలు అందుబాటులోకి వస్తాయి. వెరసి ఆర్థిక వ్యవస్థ పుంజుకునే అవకాశం ఉంది.

## : రేణిగుంట - కాట్పాడి రైల్వే లైన్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్



సిటీ ఇంచార్జ్, హైదరాబాద్, ఏప్రిల్ 09 :(జనం రిపోర్టర్) : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహిం చిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఈరోజు జరిగిన ఈ సమావేశంలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన అనేక ప్రాజెక్టులపై చర్చించి వాటికి అనుమతులిచ్చారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రాజెక్టులకు పెద్దపీట వేసింది కేంద్రం. ఇందులో భాగంగా ఎప్పుడు నుంచో పెండింగ్‌లో ఉన్న రేణిగుంట%-% కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్ట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రేణిగుంట%-% కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్ట్ కోసం కేంద్రం రూ.1,332 కోట్ల భారీ నిధులను మంజూరు చేసింది. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వల్ల తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట వంటి ప్రముఖ యాత్రా క్షేత్రాలకు వచ్చే లక్షలాది భక్తులకు ప్రయోజనం కలగనుందని.. అలాగే తిరుపతి, వెల్లూరు ప్రాంతాలు వైద్య, విద్య రంగాలలో హబ్ లుగా ఉండడం వల్ల స్థానికులకు, విద్యార్థులకు, రోగులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు అందనున్నాయి.ఇక ఈ ప్రాజెక్టులో భాగంగా 17 మెజర్ వంతెనలు, 327 మైనర్ వంతెనలు, 7 పై వంతెనలు, 30 అండర్‌పాస్ వంతెనలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ డబ్లింగ్ పనులు పూర్తి అయితే, రోడ్డుమార్గం మీద రద్దీ తగ్గి, రైలు మార్గం ఎక్కువ ఉపయోగిస్తారని తెలిపారు. దీని వల్ల 20 కోట్ల కిలోల కార్బన్‌డయాక్సైడ్ ఉద్గారం తగ్గుతుందని, అలాగే 4 కోట్ల లీటర్ల డీజిల్ పొదుపు అవుతుందని మంత్రి అశ్వి నీ వైష్ణవ్ వెల్లడించారు. ఇప్పటికే సర్వే పనులు పూర్తవడంతో, కేంద్ర కేబినెట్ నుంచి అధికారిక ఆమోదం లభించటం ఈ ప్రాజెక్టును వేగంగా అమలు చేసే దిశగా సాగనుంది.

## ప్రపంచానికి మరో మహమ్మారి ముప్పు.. సిద్ధంగా ఉండండి:
## కరోనా వైరస్ దెబ్బకు అతలాకుతలమైన ప్రపంచం
## మరో మహమ్మారికి సిద్ధం కావాలన్న డబ్ల్యూహెచ్ఓ
## 1918 నాటి ఫ్లూ వ్యాప్తికి 50 మిలియన్ల మంది మృతి




జనం రిపోర్టార్, సిటీ ఇంచార్జ్, (జనం రిపోర్టర్) : ప్రపంచానికి మరో మహమ్మారి ముప్పు పొందని ఉందని తాజాగా ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. ఇది తప్పదని, ఎప్పుడైనా సంభవించవచ్చని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ ఘ్యాబ్రియేసస్ వెల్లడించారు. కాబట్టి, సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. జెనీవాలో జరిగిన డబ్ల్యూహెచ్‌వో పాండమిక్ అగ్రిమెంట్ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.టెడ్రోస్ మాట్లాడుతూ.. కోవిడ్-19 మహమ్మారి ప్రపంచానికి కలిగించిన నష్టాన్ని గుర్తు చేశారు. పరిస్థితులు చక్కబడే వరకు మరో మహమ్మారి ఆగదని ఆయన అన్నారు. అది 20 ఏళ్ల తర్వాత లేదా రేపే రావచ్చు అని చెప్పారు. కానీ, కచ్చితంగా వస్తుందని, దానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది సిద్ధాంతపరమైన ప్రమాదం కాదని, ఒక ఎపిడెమియోలాజికల్ ఖచ్చితత్వమని ట్రెడోస్ అన్నారు. కోవిడ్ వల్ల చాలా మంది చనిపోయారని, అలాగే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కూడా భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు.కొవిడ్-19 మహమ్మారి సృష్టించిన విలయాన్ని అందరం చూశాం. అధికారికంగా 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోయినప్పటికీ.. వాస్తవానికి ఆ సంఖ్య 2 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నాం. ప్రాణ నష్టంతో పాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు 10 ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ నష్టాన్ని కలిగించింది.. 1918 నాటి ఫ్లూ మహమ్మారి 50 మిలియన్ల మందిని పొట్టనబెట్టుకుంది కరోనాతో పోల్చితే ఇది రెండింతలు అధికం' అని టెడ్రోస్ అన్నారుమహమ్మారి ఒప్పందంపై సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి లక్ష్యం కోసం కలిసిరావాలనే బలమైన సంకేతం ప్రపంచానికి అవసరం.. ఈ ఒప్పందం ఏ ఒక్క దేశం సార్వభౌమాధికారాన్ని ఏ విధంగానూ ఉల్లంఘించదు. ఇది జాతీయ సార్వభౌమాధికారాన్ని, అంతర్జాతీయ చర్యను బలపరుస్తుంది' అని టెడ్రోస్ హామీ ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా ఉంటే, మహమ్మారిని ఎదుర్కోవచ్చని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ పేర్కొన్నారు. రాబోయే ముప్పును ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాలు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు

## విద్యుత్ సిబ్బందికి శిక్షణా తరగతులు
## లైన్ క్లియరెన్స్ - యాప్ పై అవగాహనా సదస్సు




మెట్‌పల్లి, ఏప్రిల్ 9 జనం రిపోర్టర్ : క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్ సిబ్బంది విద్యుత్ ప్రమాదాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని లైన్ లలో పనిచేస్తున్నపుడు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని తమ ప్రాణాలను రక్షించుకోవాలని శిక్షణా తరగతుల సందర్భంగా మెట్‌పల్లి డీఈ గంగారాం పేర్కొన్నారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి నూతనంగా ఆవిష్కరించిన ఎల్.సీ- యాప్ ( లైన్



క్లియరెన్స్- అప్లికేషన్) పై డివిజన్ స్థాయి అవగాహనా సదస్సు మెట్ పల్లి లో నిర్వహించి సిబ్బందికి ఎల్సీడీ ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ నిచ్చారు. గతంలో ఒక ఫీడర్ పై పని చేయాలంటే సంబంధిత సబ్ స్టేషన్ ఆపరేటర్ ను ఫోన్ లో సంప్రదించి క్షేత్ర స్థాయి సిబ్బంది లైన్ క్లియరెన్స్ తీసుకునేవారు. కొన్ని సందర్భాల్లో ఒక ఫీడర్ కు బదులు మరో ఫీడర్ బంద్ చేయడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగి సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. వీటన్నిటినీ అధిగమించడానికి ఎల్సీ యాప్ ద్వారా సంబంధిత సిబ్బంది రిక్వెస్ట్ పెడితే ఆ ఫీడర్ పై చేయబోయే పని ఏమిటి, ఎంత సమయం బంద్ చేయాలి, ఆ ప్రదేశం ఫోటో అప్ లోడ్ చేస్తే, ఆ ఫీడర్ మొదలయ్యే సబ్ స్టేషన్ ఆపరేటర్ బ్రేకర్ ట్రిప్ చేసి, ఐసోలేటర్ తెరిచిన ఫోటో అప్ లోడ్ చేస్తే పనికి ఉపక్రమించాలి. మరియు ఆ ఫీడర్ కింద మరేదైనా ఫీడర్ అడ్డంగా వెళ్తే ఆ రెండవ ఫీడర్ ను కూడా బంద్ చేస్తారు. మరియు ఆ ఫీడర్ పోయే మార్గంలో లైన్ ల మధ్య సరియైన నిడివి లేని దుర్బలమైన స్థానాలు కూడా పరిగణలోకి తీసుకుంటారు. ముఖ్యంగా ఈ పని ఆ సెక్షన్ లో పని చేసే సిబ్బంది అందరూ భాగస్వాములై, జట్టు స్పూర్తితో బాధ్యతగా పని చేస్తారు. లైన్ క్లియరెన్స్ గంట కంటే ఎక్కువ సమయం కోరితే ఏఈ అనుమతి తీసుకోవాలి. ఈ యాప్ సమర్థ నిర్వహణకు అన్ని సబ్ స్టేషన్ లకు ఆండ్రాయిడ్ ఫోన్ లు సరఫరా చేస్తామని డీఈ గంగారాం తెలిపారు. ఇలా ప్రతీ విపత్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే లైన్ బంద్ చేయబడుతుంది. చీటికి మాటికి, ఎవరు పడితే వారు ఫీడర్ లు బంద్ చేయరాదు. తద్వారా విద్యుత్ అంతరాయాలు తగ్గుతాయి. ఇక నుండి ఏ ఒక్కరి ప్రాణం పోకూడదని, అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే లైన్ ల నిర్వహణ పనులు చేయాలని, ప్రమాదాలను సున్నా స్థాయికి తీసుకు రావడమే విద్యుత్ సంస్థ లక్ష్యమని డీఈ గంగారాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ లు మనోహర్, హరీష్, అంజన్ రావ్, రఘుపతి, ఏఈ లు, సబ్ ఇంజనీర్లు, క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామం మడిపల్లిలో జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం మడిపల్లిలో జన వికాస సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని బాలవికాస మహిళలు, వాటర్ ప్లాంట్ అధ్యక్షులు జక్కుల సారయ్య దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి బాలవికాస మండల కోఆర్డినేటర్ అలువాల శోభ హాజరై ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం బాలవికాస,మరియు జన వికాస, మరియు గ్రామంలోని దాతల సహకారంతో ప్రతి సంవత్సరం వేసవిలో చలివేంద్ర కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ గ్రామ ప్రజల దహర్తి తీరుస్తూ ప్రయాణికులకు ఈ చలివేంద్రం ద్వారా వారికి సేవలందిస్తూ వారి దీవెనలను పొందుతూ పదిమందికి ఆదర్శంగా నిలవడం జరుగుతుంది అలాగే మరి ఇంత మంచి కార్యక్రమానికి దాతలుగా ముందుకొచ్చిన బాలవికాసం మహిళలకు మడిపల్లి వాటర్ ప్లాంట్ అధ్యక్షులు జక్కుల సారయ్య కు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రియాంక, సుగుణ, ప్రేమలత, శాంతమ్మ, బాలవికాస కోఆర్డినేటర్స్, మహేశ్వరి, పద్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వేలేరుపాడులో గాలి వానల భీభత్సమ్

వేలేరుపాడు:(జనం రిపోర్టర్) : తుఫాన్ కారణంగా గత రెండు రోజుల నుండి వేలేరుపాడు మండల వ్యాప్తంగా తీవ్రమైన గాలులు వీచి,అకాల వర్షం పడటం కారణంగా రైతులు, సామాన్య ప్రజలు అనేక వెతలు పడుతున్నారు, ముఖ్యంగా విద్యుత్ సమస్యతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు, సోమవారం వచ్చిన గాలిదుమ్ము, వర్షానికి రాసన్నగూడెం నుండి వచ్చే విద్యుత్ లైన్ మీద పెద్ద పెద్ద చెట్లు విరిగి పడి విద్యుత్ సరఫరాకు ఇబ్బంది కలిగింది, విధ్యుత్ శాఖ అధికారులు త్వరగా స్పందించి సోమవారం అర్ధ రాత్రి పన్నెండు గంటలకు మొదలుకుని మంగళవారం ఉదయం ఐదు గంటల వరకు శ్రమించి విద్యుత్ సమస్యను తొలగించారు,మంగళవారం ఉదయం నుండి విద్యుత్ యధావిధిగా అందుబాటులోకి రావడంతో మండల ప్రజలు విధ్యుత్ అధికారుల పని తీరుకు హర్షం వ్యక్తం చేశారు,మండలంలో అక్కడక్కడా విద్యుత్ వైర్లు తెగిపడడంతో కొంత సమస్య నెల కొని ఉంది.

## సారాయి బట్టీలపై ఎక్సైజ్ అధికారులు దాడి. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 9 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కిర్రాబు గ్రామంలో మదేరు వాగు సమీపంలో అక్రమంగా సారాయి బట్టీలు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ కిర్రాబు గ్రామానికి చేరువలో ఉన్న మదేరు వాగు సమీపంలో నాటు సారాయి తయారీ బట్టి నిర్వహిస్తున్న వ్యక్తిని, వారికి బెల్లాన్ని సరఫరా చేస్తున్న బెల్లం వర్తకుడిని అదుపులోకి తీసుకొని సుమారు 1400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి వారి వద్ద నుండి ఒక ద్విచక్ర వాహనమును స్వాధీన పరచుకొని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి డిమాండ్ చేసినట్టు తెలియజేశారు.అడవి ప్రాంతాల్లో,గ్రామాల్లోఎవరైనా నాటు సారాయి తయారు చేసిన అమ్మినా సంబంధిత నేరములకు పాల్పడిన యెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేసి బైండోవర్ కేసు చేయిస్తామని తెలిపారు ఒకవేళ మరల పట్టుబడిన యెడల తహశీల్దార్ వారి ఎదుట హాజరు పరిచి ఒక లక్ష రూపాయలు వరకు జరిమానా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు అయినా మారని ఎడల పిడి యాక్ట్ ను ఉపయోగించి ఒక సంవత్సరం వరకు రిమాండ్ లో ఉండే విధంగా చేస్తామని హెచ్చరించారు.ఎవరి వద్దనైనా నాటు సారాయి సంబంధిత సమాచారం ఉంటే రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరని కోరారు సమాచారం ఇచ్చిన వారి వివరములు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నాయుడు,కానిస్టేబుల్ సత్యనారాయణమూర్తి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ పోలవరం నియోజకవర్గ క్రియాశీల కార్యకర్తల సమావేశం



వేలేరుపాడు:(జనం రిపోర్టర్) : పోలవరం నియోజకవర్గ క్రియాశీల కార్యకర్తల సమావేశం బుధవారం కొయ్యలగూడెం లోని వాసవి పంక్షన్ హాలు నందు జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ ఆవిర్భావ వారోత్సవాలు లో భాగంగా పార్టీ నిర్ణయించిన కార్యక్రమాలు చెయ్యాలి అని, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొల్లిన. నిర్మలా కిషోర్ తెలిపారు. రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సుభద్రాదేవి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం, వెంకటలక్ష్మి, రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి మోడేపల్లి నాగ శ్రీనివాస్ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా, సత్యన్నారాయణ కార్యదర్శులు జట్ల,రాంబాబు,చాత్రాతి ప్రసాద్ జిల్లా గిరిజన మోర్చా కాంచనమాల, నియోజకవర్గం కన్వినర్ కొండేపాటి. రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం నూతన నియామకం చేసిన నియోజకవర్గం మండలాల అధ్యక్షులు,కొయ్యలగూడెం మండల అధ్యక్షులు వాసు, వెలేరుపాడు మండల అధ్యక్షులు ఓలేటి. నాగదుర్గ అనిల్ ( బాలకృష్ణ ),జీలుగుమిల్లి మండల అధ్యక్షులు గుడ్ల.రాంబాబు టీ. నరసాపురం మండల అధ్యక్షులు దామిశెట్టి. విశ్వనాధ్ సాయి,పోలవరం మండల అధ్యక్షులు కరిబండి. శ్రీనివాస్ కు శాలువలతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో క్రియా శీల సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి



రాజవొమ్మంగి, ఏప్రిల్ 9 జనం రిపోర్టర్: రంపచోడవరం నియోజకవర్గంలోని గంగవరం మండలంలో గంగవరం ఎంపీడీవో కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పాల్గొన్నారు. మండల పరిధిలోని నలుమూల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించి, ప్రతి ఒక్కరి సమస్యను ఓపిగ్గా విని, అక్కడికక్కడే ఆయా వివరాలు రాసుకుని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి బుధవారం మండలాల వారీగా తిరిగి ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజలు,అధికారులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పాము అర్జున్, కనిగిరి రాంబాబు, తీగల ప్రభ, డి భాను ప్రకాష్, ఎం రమణ, పి ఆదినారాయణ దొర, జనసేన నాయకులు కుంజం సిద్దు, బిజెపి నాయకులు నీలాలమ్మ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## : పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమం కోసం

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడు తున్నాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు.




బాపట్ల జిల్లా:-(జనం రిపోర్టర్) : మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడు తున్నాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. బుధవారం స్థానిక సాయిరామ్ గార్డెన్ కన్వెన్షన్ హాల్ లో జిల్లా స్థాయి పోషన్ పక్వాడ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమం కోసం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించ డానికి చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రసవాలు అయిన నాటినుండి పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలి, ఎలాంటి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. మహిళలు గర్భం దాల్చిన తర్వాత వారి ఆరోగ్య పరిస్థితులు బీపీ షుగర్లు మరియు రక్తహీనతకు సంబంధించిన వ్యాధులను గుర్తించి వారికి అవసరమైన మందులు ఇవ్వాలని ఆయన అధికారులకు చెప్పారు. శిశువు పుట్టిన మొదటి 360 రోజులు వారి శారీరక దృఢత్వం కోసం అవసరమైన పౌష్టికాహారం అందించాలని ఆయన చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆరోగ్యకరమైన, బలవంతమైన ఆహారాన్ని అందించ డానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. అనాథ శిశువుల కోసం రైల్వే స్టేషన్లో బస్టాండ్ లో ఊయలలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లాలో సఖి వన్ స్టాప్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మహిళాశిశు సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. మహిళ సంక్షేమ శాఖ సంరక్షణలో ఉన్న పిల్లలను తమ సొంత పిల్లలు వలే ప్రేమాను రాగాలతో చూడాలని ఆయన చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సీమంత చేసుకున్న 20మంది మహిళలకు వేగేశన ఫౌండేషన్ ద్వారా5వేల రూపాయల వంతున లక్ష రూపాయలు నిధులను ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ మరియుశాసనసభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా 20 మంది గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖఎస్.ఇ అనంతరాజు, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం విషయంలో
## అలసత్వం వహిస్తే సహించేది లేదు కమిషనర్ జి.రఘునాథరెడ్డి



బాపట్ల జిల్లా:-(జనం రిపోర్టర్) : బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు ఈరోజు ఉదయం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి సిబ్బందితో కలిసి పర్యటించారు. బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీస్ జగన్నాధపురం వద్ద చెత్త లోడింగ్ పాయింట్లను పరిశీలించారు. ఎప్పటికప్పుడు చెత్త నిల్వలను తొలగించాలని, రోడ్లకు ఇరువైపుల, రోడ్ల మార్జిన్ ల నందు చెత్త నిలవలు లేకుండా చూడాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. వార్డుల నందు నిర్వహించే పారిశుధ్యం విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు.దోమల లార్వ వృద్ధి చెందకుండా డ్రైనేజీ పూడిక తీత పనులు నిత్యం చేయాలన్నారు. త్రాగునీటి సరఫరా గురించి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు వార్డుల నందు ప్రతిరోజు పర్యటించి నీటి నమూనాలను సేకరించి త్రాగు నీటి సరఫరా సక్రమముగా జరుగుతున్నదో లేదో ప్రజలను నేరుగా అడిగి వివరాలు తెలుసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. 23 వ వార్డు వివేకానంద కాలనీ మునిసిపల్ పార్కును పరిశీలించిన ఆయన పార్కు పరిసరాలను ప్రతిరోజు శుభ్రపరచాలని అపరిశుభ్రంగా ఉండడానికి వీలులేదని పార్కు నిర్వహణ సిబ్బందికి సూచించారు.అనంతరం సూర్యలంక రోడ్లన్నీ అన్న క్యాంటీన్ పరిశీలించిన ఆయన ఆహార నాణ్యతను స్వయంగా తిని పరిశీలించారు. రాజీవ్ గాంధీ కాలనీలోని వీధి కుక్కల సంతాన ఉత్పత్తి నియంత్రణ చికిత్సవాలయాన్ని తనిఖీ చేసిన ఆయన ఈ నెలాఖరులోపు స్టెరిలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని స్నే యానిమల్ సొసైటీ వారిని ఆదేశించారు. వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు సి.హెచ్.కరుణ డి.శ్రీనివాసరావు మరియు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com